విశాలాంధ్ర

బుధవారం 01 మే 2024

8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నా పొత్తు ప్రజలతోనే..

- బాబు హామీలన్నీ బూటకం
- ధ్వజమెత్తిన సీఎం జగన్

- వైసీపీని ఎదుర్కొనే సత్తా లేదు అందుకే కూటమి
- పేదల భవిష్యత్తు కోసం వైసీపీని గెలిపించాలి
- లబ్ధి జరిగితేనే ఓట్లు వేయండి
- సురేష్, చెవిరెడ్డి మంచి వారు చదువుకున్న వారు..

విశాలాంధ్ర-టంగుటూరు : నా పొత్తు ప్రజలతోనే, వైసీపీని ఎదుర్కొనే దుమ్ము లేక చంద్రబాబు తోడేళ్లతో కలిసొస్తున్నారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకొంటున్న చంద్రబాబు ప్రజలహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏ పనైనా చేశారా... మళ్లీ బూటకపు మేనిఫెస్టో హామీలతో ముందుకొస్తున్నాడు. మీ ఓటుతో బుద్ధి చెప్పండి. మీ కుటుంబంలో లబ్ధి జరిగితేనే మాకు ఓటేయండి అంటూ మండుటెండలో చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టంగుటూరులో ఎన్నికల సభను నిర్వహించారు. మరో రెండు వారాల్లో కురక్షేత్ర సంగ్రామంలో ఒకవైపు మనం మరోవైపు కౌరవ సేన ఉంది. మీరు నమ్మితేనో ఓటేయండి. గతంలో చెప్పిన మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశాం. రాష్ట్ర భవిష్యత్తు ఇలాగే కొనసాగాలంటే మరోసారి ఆదరించండి అంటూ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జగన్కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ ముగింపు అని టంగుటూరు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య టంగుటూరులో జగన్మోహన్‌రెడ్డి మిగతా 2 లో ...

'ప్రకాశం'ను అభివృద్ధి చేసే బాధ్యత నాది

ఒంగోలు యువగళం, యువతతో ముఖాముఖిలో నారా లోకేష్

- జిల్లాను ఫార్మాహబ్‌గా అభివృద్ధి చేస్తాం
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో జిల్లాకు పరిశ్రమలు
- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్రానికి ఒక్క రాజధాని, అది అమరావతే
- ఎంపీ అభ్యర్థి మాగుంట, ఎమ్మెల్యే అభ్యర్థి జనార్ధన్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఒంగోలులో మంగళవారం యువగళం, యువతతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాంకర్ గోపికృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక్కో జిల్లాకు ఒక్కో ఇంపార్టెన్స్ ఇస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. అందులో భాగంగానే వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తెచ్చామని, అలాగే చిత్తూరు జిల్లాకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు తెచ్చామన్నారు. అలాగే ప్రకాశం జిల్లాను ఫార్మాహబ్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. టిడిపి హయాంలో పరిశ్రమలు తీసుకురావటంలో బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలిస్తే బ్యాండెజ్ బబ్లూ జగన్ మాత్రం ఉన్న పరిశ్రమలను మిగతా 2 లో ...

నేడు చీరాలలో చంద్రబాబు ప్రజాగళం

- సభలో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- అధిక సంఖ్యలో హాజరు కావాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య పిలుపు

విశాలాంధ్ర - చీరాల : నేడు చీరాలలో జరిగే ప్రజాగళం సభకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవణ్‌కళ్యాణ్ హాజరుకానున్నారని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని చీరాల నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. మంగళవారం చీరాల టీడీపీ కార్యాలయంలో బుధవారం చంద్రబాబు ప్రజాగళం సభను జయప్రదం మిగతా 2 లో ...

ఉత్తరక్రియలు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు మారుపేరైన మా ఇంటిదైవం

కీ॥శే॥ శ్రీ మాగుంట విజయ్‌రెడ్డి గారు

(విజయ్‌బాబు)

తేది.22-04-2024 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

పెద్దకర్మ : తేది.02-05-2024 గురువారం ఉదయం 11.30గంటలకు మాగుంట నివాసం, సరస్వతినగర్, నెల్లూరు నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

పార్వతమ్మ & కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి

మమతా రెడ్డి | స్నేహలత రెడ్డి

సుబ్బరామ రెడ్డి | గీతాలత & శ్రీనివాసులు రెడ్డి

సమాలిని & శివకుమార్ రెడ్డి | సుహాసిని & మధుసూదన రెడ్డి

మాగుంట కుటుంబ సభ్యులు

బాలయ్య పర్యటనతో ఉత్సాహం

- సమర్ధతకు మారుపేరు డోలా
- మంచి కుటుంబం మాగుంటది
- భూకబ్జా అవినీతి పరుడు వైసీపీ అభ్యర్థి సురేష్
- చెవిరెడ్డిని నమ్మొద్దు
- సినీ హీరో, టీడీపీ నేత బాలకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సినీ నటుడు హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ కొండేపి నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. పదునైన సినీ డైలాగులు జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో గునపాలు నింపే డైలాగులతో అందరినీ ఆకట్టుకున్నారు. మీ ఎమ్మెల్యే మిగతా 2 లో ...

భారీగా గోవా మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-టంగుటూరు : ఎన్నికల సమయంలో అంతర్రాష్ట్ర మద్యం టంగుటూరు పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా లభ్యం అవుతుంది. అధికారులు చర్యలు తీసు కుంటున్నప్పటికీ అంతర్రాష్ట్ర మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మంగళవారం టంగుటూరు ఎమ్మార్వో ఆఫీస్ జమ్ములపాలెం సర్వీసు ప్రాంతంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో114 గోవా మద్యం ఫుల్ బాటిళ్ళు లభ్యమవటం టంగుటూరులో కలకలం రేపింది. ఆరు కార్లు ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని సెబ్ సిఐ. సూర్యనారాయణ వివరాలు వెల్లడించారు. తీగ లాగితే డొంక కదిలింది అన్న చందంగా గోవా మద్యం అక్రమ రవాణా వెనుక అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నారని, భారీ స్థాయిలో మద్యం దిగుమతి అయిందని టంగుటూరులో చర్చ నడుస్తుంది.

బాలయ్య పర్యటనతో ఉత్సాహం

(మొదటిపేజీ తరువాయి)

నా కన్నా పొట్టిగా ఉంటాడు.. అయినా చాలా గట్టోడు... స్పీకర్‌ను గడగడలాడించాడు. మీ సమస్యలపై నిత్యం పోరాడుతుంటాడు. నాకు మంచి మిత్రుడు మరోపక్క ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ఆ కుటుంబం మంచికి మారుపేరు. వారి అన్న మాగుంట సుబ్బరామిరెడ్డి మా తండ్రి ఎన్టీ రామారావుకు బాగా తెలిసిన వారు. ఆ కుటుంబం నుంచి మరోసారి మాగుంట శ్రీనివాసరెడ్డి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. ఈ ఇద్దరిని మీ గుండెల్లో పెట్టుకోవాలి. మే 13న జరిగే ఎన్నికల్లో మీ ఓటుతో అఖండ మెజార్టీతో గెలిపించాలంటూ బాలకృష్ణ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. మంగళవారం కొండెపి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డోలా బాల వీరాంజనేయస్వామి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మర్రిపూడిలో బాలకృష్ణ పర్యటించారు. బాలకృష్ణ రోడ్‌షోకు జననీరాజనం పలికింది. నియోజకవర్గం నుంచి వేలాది మంది తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మరోపక్క బాలకృష్ణ అభిమానులు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా వృద్ధులు, యువకుల నుంచి పిల్లల వరకు బాలకృష్ణ షోలో పాల్గొన్నారు. ఈ నియోజకవర్గంలో భూ కబ్జాదారుడు, అవినీతి పరుడు సెటిల్‌మెంట్ కేరాఫ్ అయినటువంటి వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ మీ ముందుకు వచ్చాడని, చిత్తూరు జిల్లా చంద్రగిరి నుంచి శేషాచలం అడవులను దోచుకొని నల్లమల అడవులను దోచుకునేందుకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇక్కడ పోటీ చేస్తున్నారని, వీరిద్దరికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మోసాలకు, కుట్రలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. మీ మధ్య తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలవీరాంజనేయస్వామి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ఇద్దరు చాలా మంచివారు. పొట్టివాడైనా గట్టివారు. మీ సమస్యలపై నిత్యం పోరాడుతుంటారు. ఇలాంటివారిని మళ్లీ ఆదరించండి, మీ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది. మీకు మేలు జరుగు తుందంటూ పోటీలో ఉన్న ఇద్దరిని ఆకాశానికి ఎత్తారు. వీరి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్‌షోకు తరలివచ్చిన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. గతంతో పోల్చుకుంటే బాలకృష్ణ ప్రసంగం చాలా ఉత్సాహ భరితంగా సాగింది. ఎక్కడా తడబాటు లేకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తూ మధ్య మధ్యలో సినీ పంచ్‌లు వేస్తూ జనం చేత కేరింతలు కొట్టించారు. బాలకృష్ణ కార్యక్రమం విజయవంతం కావడంలో టీడీపీ యువ నాయకుడు దామచర్ల సత్య కీలకపాత్ర పోషించాడు. బాలకృష్ణను మర్రిపూడికి తీసుకు రావడం, ఆయనచేత ప్రచారం చేయించడం రూట్‌మ్యాప్ దగ్గర నుంచి ప్రతి విషయంలో దామచర్ల సత్య దగ్గరుండి చేసుకున్నారు.

నేడు చీరాలలో చంద్రబాబు ప్రజాగళం

(మొదటిపేజీ తరువాయి)

చెయ్యాలని కోరుతూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓటమి భయంతో వైసీపీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రజలను కాపాడు కునేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీజేపీ కూటమిగా ఏర్పడ్డారన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అంద పాతాళానికి తీసుకెళ్లారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిపాలన అనుభవం కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమిని గెలి పించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో గత 15 ఏళ్లుగా ఇద్దరు వ్యక్తుల పరిపాలన వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని భయభ్రాంతులకు గురయ్యారని వారి భారీ నుంచి రక్షణ కావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ఓటేసి భారీ మెజారిటీతో కొండయ్యను, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మద్దులూరీ మాలకొండయ్యను బాపట్ల ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాను ప్రజలు తమ ఓట్లేసి టీడీపీకి పట్టం కట్టాలని బాపట్ల పార్లమెంటు పరిధిలోని ప్రజలందరు నేడు జరిగే ప్రజాగళం సభలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.నేడు జరిగే ప్రజాగళంలో టీడీపీ అధినేత చంద్రబాబు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పాల్గొంటారని సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు.ఈ కార్య క్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ కూటమి అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్,నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య,బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్,బాపట్ల నియోజక వర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ, అశోక్, బాచిన గరటయ్య,మాజీ ఎంపీ కొనకల్ల నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు నాతని ఉమా మహేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత బీజేపీ జనసేనా నాయకులు పాల్గొన్నారు.

దద్దాలను గెలిపించండి

చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైసీపీ ఆస్ట్రేలియా కన్వీనర్ చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి అన్నారు.మంగళవారం నందనవనం పంచాయతీ పరిధిలోని పాపిరెడ్డి పల్లె గ్రామంలో చింతలచెరువు సూర్య నారా యణరెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను మరియు ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు, ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.

'ప్రకాశం'ను అభివృద్ధి చేసే బాధ్యత నాది

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రం నుండి తరిమివేశారని ధ్వజమెత్తారు. జిల్లాలో చంద్రబాబు ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తెచ్చి జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రయత్నిస్తే, సైకో జగన్ మాత్రం పరిశ్రమను ఇతర రాష్ట్రాలకు తరిమి వేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో జిల్లాకు పరిశ్రమలు తెచ్చి జిల్లాలోని యువతకే కాకుండా ఇతర జిల్లాల యువత కూడా ప్రకాశం జిల్లా వైపు ఉద్యోగాల కోసం చూసేలా చేస్తానన్నారు. తాము అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపు ఫీజురియంబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు విద్యలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.గత ఎన్నికలలో టిడిపికి ఎదురుగాలి వీస్తున్న సమయంలో కూడా జిల్లా ప్రజలు టిడిపిని ప్రత్యేకంగా అభిమానించారని, అందుకు కృతజ్ఞతగా జిల్లా ను గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసుకుంటానని, జిల్లా ప్రజలంటే తనకు ప్రత్యేక అభిమానమన్నారు. 2019 ఎన్నికలలో ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లక్షా 20వేల మందికి శిక్షణ ఇవ్వటమే కాకుండా వారు నేడు మంచి రంగాలలో మెరుగైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో మాత్రం యువతకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యువతతో నిర్వహించిన ముఖాముఖిలో యువకుడు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో రాజధాని లేని రాష్ట్రం అని చెప్పుకోవటానికి సిగ్గుపడుతున్నాం, రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తే,ఇతర ప్రాంతాలకు వలస పోయే బాధ తప్పుతుందని అనగా దీనికి సమాధానంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేని కారణంగానే చాల కంపెనీలు రాష్ట్రానికి రావటానికి వెనకడుగు వేస్తున్నాయని, టిడిపి అధికారంలోకి వచ్చిన నెల రోజులలో చాలా పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రానికి ఒకే రాజధాని, అది అమరావతి అన్నారు. మరో విద్యార్థిని అడిగి ప్రశ్నకు సమాధానం చెప్తు రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాల హామీకి తగిన ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పరిశ్రమల అధిపతులకు తగిన వసతులు కల్పిస్తే పరిశ్రమలు వస్తాయని, అయితే జగన్ ఇప్పటి వరకు అవసులు చేయలేదని, ఉన్న పరిశ్రమలను కూడా రాష్ట్రం నుండి తరిమివేశారన్నారు. టిడిపికి నిరుద్యోగ సమస్య ఎలా పరిష్కరించాలో తెలుసన్నారు. యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్రభుత్వాలు ఎప్పుడు పారదర్శకతతో పాలన సాగించాలన్నారు. ప్రజల కోసం తెచ్చే జిఓలను ప్రజలముందుంచాలన్నారు. అర్ధరాత్రులు తెచ్చి వాటిని ఎక్కడ ప్రజలకు తెలియకుండా దొంగ పాలన చేయటం జగన్ చేసిన పని అన్నారు. చట్ట సభలలో ప్రజా సమస్యల కోసం పోరాడే టిడిపి కి వచ్చే ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఒంగోలు నియోజక వర్గం పరిధిలోనే కాకుండా, జిల్లా వ్యాపితంగా యువత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా నిర్వహించిన లోకేష్‌తో ఫోటోషూట్‌కు యువత ఫోటోలు దిగేందుకు తెగ ఉత్సాహం చూపారు.

నా పొత్తు ప్రజలతోనే..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారం చేశారు. రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాయకుడంటే ప్రజలలో నమ్మకం ఉండాలి మాట చెప్తే చేస్తాడన్న నమ్మకం ఉండాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యే ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కావు, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న సంక్షేమ పథకాల కొనసాగుతూ జరుగుతున్న ఎన్నికలని అన్నారు. 508 నెలలో ముఖ్యమంత్రిగా మంచి చేసి ప్రజల పక్షాన జగన్ ఒకవైపు 14 ఏళ్ల అధికారం చాలా ఇంచి ఏ పేదవాడికి తాను చేసిన మంచి గుర్తుకురాని పెత్తందారులు మరొకవైపు అన్నారు. విశ్వసనీత కలిగిన నాయకులు ఎవరో వంచన మోసాలు చేసే నాయకుడు ఎవరో బోగస్ రిపోర్ట్ ఎవరిది ప్రోగ్రెస్ రిపోర్ట్ ఎవరిది ప్రజలు గమనించి ఓటు వేయాలని అన్నారు. చంద్రబాబు నాయుడు 2014లో జాబు రావాలంటే బాబు రావాలని బోగస్ హామీ ఇచ్చి కేవలం 32 వేల ఉద్యోగాలు ఇచ్చారని, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల 31 వేల ఉద్యోగాలు ఇచ్చానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం విషయంలో చంద్రబాబుది బోగస్ రిపోర్ట్ కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా 2014లో రైతు రుణమాఫీ పై తొలి సంతకం చేస్తానని బ్యాంకుల్లో బంగారం విడిపిస్తానని మరొక బోగస్ హామీ తో అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత 876 12 కోట్ల వ్యవసాయ రుణమాఫీ చేశారా అని ప్రశ్నించారు. బ్యాంకుల్లో బంగారం విడిపించకపోగా వేలం వేయించారని ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అని బషీర్బాగులో రైతులపై కాల్పులు జరిపింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల కాలంలో రైతులకు ఉచితంగా పంటల భీమా సమయానికి ఇన్పుట్ సబ్సిడీ 0 వడ్డీ రుణాలు పెట్టుబడికి సహాయకంగా రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. దళారులు లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట కొనుగోలు చేస్తున్నామని రైతుల పట్ల వ్యవసాయం పట్ల ఎవరిది బోగస్ రిపోర్ట్ ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. చంద్రబాబు నాయుడు డెవలప్మెంట్ కు నేనే రాజును అని తన అనుకూల మీడియా ద్వారా బోగస్ ప్రచారం చేసుకుంటూ ఉంటారని అన్నారు. 58 నెలల్లో కాలంలో గ్రామాల్లో సేవలు అన్ని పూర్తిగా మారుస్తూ గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్పి విప్లవాత్మక మార్పులు చేసి 15 వేలకు పైగా గ్రామ వార్డు సచివాలయాలు నిర్మించామన్నారు. 11 విలేజ్ వార్డ్ క్లినిక్లు కనిపిస్తున్నాయంటే కట్టింది ఎవరు అని ప్రజలు గమనించాలని కోరారు. నాడు నేడుతో ప్రభుత్వ బడులు ప్రభుత్వ హాస్పిటల్లో బాగుపడ్డాయని 17 మెడికల్ కాలేజీలు నాలుగు సీట్లు 10 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేశామని ఇదీ జగన్ ప్రోగ్రెస్ రిపోర్ట్ అని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ చంద్రబాబు నాయుడు రైతు భరోసా చేయూత కాపు నేస్తం ఈ బీసీ నేస్తం వాహన మిత్ర మత్స్యకార భరోసా జగనన్న చేదోడు లా నేస్తం ఇలాంటివి ఎందుకు చేయలేదని అన్నారు. అవ్వ తాతల బాధలు చంద్రబాబు నాయుడు పట్టించుకున్న దాఖలాలు లేవని, పెన్షన్ ఇంటికే తెచ్చుకోవడం చేతకాకపోగా జగన్కు ఎక్కడ మంచి పేరు వస్తుందో చంద్రబాబు నాయుడు తన మనిషి నిమ్మగడ్డ రమేష్ ద్వారా వాలంటీర్ల సేవలపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడం ప్రపంచంలో ఇంతకన్నా దిగజారుడు దిగజారుడు రాజకీయం ఉండదని అన్నారు. వాలంటీర్లు ఇంటికి రావాలన్నా పేదవాడి భవిష్యత్తు మారాలన్నా పథకాలన్నీ కొనసాగించాలన్న లంచాలు వివక్ష లేని పాలన జరగాలన్న ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొండెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, వరుకుటి అశోక్ బాబు, డీజే ఆర్ సుధాకర్ బాబు, కొండెపి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

నిరాశపరిచిన జగన్

ఎన్నికల ప్రచారం సందర్భంగా కొండెపి నియోజకవర్గ టంగుటూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లాకు కొండెపి నియోజక వర్గానికి ఏ విధమైన హామీలు ఇవ్వకపోవడం కార్యకర్తలను నిరాశకు గురిచేసింది. ప్రకాశం జిల్లా అభివృద్ధికి గానీ కొండెపి నియోజకవర్గం తాగునీటి సమస్యపై గానీ ప్రస్తావన లేకుండా చంద్రబాబు నాయుడును విమర్శించడమే ధ్యేయంగా ఎన్నికల ప్రచార సభ జరిగింది.

బాలాజీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-పర్చూరు: వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ మంగళవారం మండలంలోని తిమ్మరాజు పాలెం, ఎడారిపల్లె, చెన్నుభోట్లవారిపాలెం, గోరంట్లవారిపాలెం, శ్యామలావారి పాలెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీనాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మజ్జిగ, మంచినీరు వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక హరి ప్రసాద్ నగర్‌లో కొలువైై ఉన్న శ్రీ పేరాల పోలే రమ్మ అమ్మవారి తిరు నాళ్ళ మహోత్సవం సందర్భంగా ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ చీరాల వాకింగ్ అసోసియేషన్ సభ్యులు బి.ఎస్ రవి ఆర్థిక సహకారంతో భక్తుల దాహం తీర్చడానికి ఆలయ ప్రదేశం వద్ద మజ్జిగ, మంచినీటి చలివేంద్రం ఏర్పాటుచేసి భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, రవి, డీవీ సురేష్, శ్రీనివాసరావు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనగాని సత్యప్రసాద్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు జడల రాజు, కొండవీటి వెంకట నాగ ప్రసాద్, ఉమామహేశ్వర రావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ పాల్గొన్నారు.

మాగుంట గెలుపును కాంక్షిస్తూ కోడలు ప్రచారం

విశాలాంధ్ర-పుల్లల చెరువు : తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి భార్య చందనారెడ్డి పుల్లలచెరువులో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. వీరితో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు కుమార్తె, కుమారుడు కూడా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు చందన రాకతో ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెతో పాటు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చందనారెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబం ఎప్పుడూ ప్రజలతోనే ఉంటుందని అన్నారు. మాగుంట సుబ్బరామిరెడ్డి, మాగుంట శ్రీనివాసరెడ్డి సేవలను వివరించారు.

బైక్ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర - బల్లికురవ : కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న వృద్ధురాలిని గుర్తుతెలియని మోటార్ బైక్ ఢీకొన్న ఘటనలో వృద్ధు రాలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొప్పెరపాలెం గ్రామానికి చెందిన అరవి నర్సమ్మ (63) ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాలలో కూలీలకు వెళ్తూ ఉంటుంది. సోమవారం కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పొలాలలో వెతికిన కనిపించ లేదు. మంగళవారం ఉదయం కొప్పరం,కొప్పెరపాలెం గ్రామాల మధ్యలో నేలచపట సమీపంలో రోడ్డు పక్కనే నరసమ్మ పడి ఉండటం చూసి కొందరు తెలిపారు. నరసమ్మ మృతదేహం వద్ద 2 వీలర్ హెడ్లైట్ డోమ్ లు సిగ్నల్ లైట్లు పడి ఉండడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే ఏలూరికి వైసీపీ నేతలు, కార్యకర్తల మద్దతు

విశాలాంధ్ర - యద్దన పూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పయ నించే దుకు చాలా మంది నేతలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే దాదాపుగా పర్చూరు యద్దనపూడి చిన్న గంజాం మార్టూరు ఇంకొల్లు కారంచేడు మండలం నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు తెదేపాలో చేరా రు. తాజాగా యద్దనపూడి మండలం పూనూరు గ్రామా నికి చెందిన వైసీపీ గ్రామ మాజీ ప్రెసిడెంట్ దుగ్గినేని కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దరువురి రాజేశ్వరి, వార్డ్ మెంబర్ దుగ్గినేని భ్రమరాంబ పార్టీలో చేరారు. వారితోపాటు నాగులపాలెం,పర్చూరు నెహ్రూ కాలనీ, ఇంకొల్లు స్టాలిన్ పేట,అడుసుమల్లి, పెద్దగంజాం నుంచి పలువురు నాయకులు భారీ సంఖ్యలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు దుగ్గినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు. పెద్దగంజాం పడమటి బజార్ బజార్‌కు చెందిన కొంతమంది పార్టీలో చేరారు. బోడవాడ గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు. చిన్నగంజాం మండ లం రాజుబంగారు పాలెం పంచాయతీ కుక్కలవారి పాలెంకు చెందిన 12 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, రాయపాటి సీతయ్య, బోయపాటి సాంబశివరావు, ఈదల అనిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ

విశాలాంధ్ర - బాపట్ల : భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతలో 30 స్థానంలో తలసరి ఆదాయంలో 11వ స్థానంలో, మానవ వనరుల అభివృద్ధి సూచికలో 25వ స్థానంలో ఉంటున్న నేటి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపే అభ్యర్థులను గెలిపించాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. బాపట్లలోని అతిధి నివాస్ కాన్ఫరె న్స్ హాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు జి.వి బ్రహ్మం, రాష్ట్ర హేతువాద సంఘం నాయకులు కరణం రవీంద్రబాబు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అత్యధిక ఎన్నికల వ్యయం జరగబోతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కానుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 1000 కుటుంబాలు మధ్యే పోటీ జరుగుతుందన్నారు. ప్రజలను కులాల వారీగా విభజించి కుల,మత ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికలలో గెలవాలని రాజకీయ పార్టీలు భావించడం మంచిది కాదన్నారు. డబ్బులు,మద్యం లాంటి ప్రలోభాలకులోను కాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ రాష్ట్రవ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో ఎన్నికల నిఘా పరిశీలకులుగా సీనియర్ రిటైర్డ్ అధికారులను నియమించడని, ఎన్నికల అక్రమాలను అరికట్టడానికి వారికి ఫిర్యాదులు చేయాలని పౌర సంస్థలకు విజ్ఞప్తి చేశారు. మే ఒకటి రెండు తేదీలలో పింఛన్‌దారులను వారి ఇళ్ల వద్దనే పెన్షన్ అందించాలని, ఏప్రిల్ మొదటి వారంలో సచివాలయాల చుట్టూ ఎండలో తిరిగి 33 మంది వృద్ధులు మరణించారని, నేడు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితిని కల్పించటం దారుణం అన్నారు. రాజకీయ పార్టీలు ఘర్షణ వాతావరణాన్ని వదిలి, విద్వేష రాజకీయాలను మాని వ్యక్తిగత దూషణలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల ప్రచారాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మంగళవారం పర్చూరులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ జిందాల్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. జిల్లాలో 10 వేల మందిని బౌండోవర్ చేసామని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. చీరాల, పర్చూరు, ఇంకొల్లు, చినగంజాములోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వీరివెంట బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, సిఐ సీతారామయ్య, ఎస్సై రమేష్, ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు ఉన్నారు.

వైసీపీ సాధించింది శూన్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పర్చూరు: వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాధించింది శూన్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంగళవారం మండలంలోని అన్నంభోట్లవారిపాలెం, తిమ్మరాజుపాలెం, ఎడారిపల్లె, చెన్నుభోట్లవారిపాలెం, బోడవాడ గ్రామాలలో ఎన్నికల శంఖారావంలో భాగంగా కూటమి అభ్యర్థి ఏలూరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కక్షసాధింపు చర్యల వలన అధోగతి పాలైందని, లక్షల ఎకరాలకు నీరందించే పట్టిసీమ, పోలవరం మర్చిపోయారని, కేసుల మాఫీకోసం ఏర్పడిన పార్టీ వైసీపీ అని, అందుకనే వలసలు అధికమయ్యాయని తెలిపారు. వీరివెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

ప్రకాశం పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 29-05-2024 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి: 13554 13585 13595 13620 13628 13643 13651 13683 13703 13772 13776 13820 13839 13842 13860 13880 13910 13912 13918 13919 13927 13937 13938 13941 13942 13945 13956 13960 13968 13999 14002 14006 14010 14019 14022 14024 14030 14050 14059 14065 14084 14087 14091 14129 14140 14153 14155 14157 14190 14228 14247 14249 14250 14258 14277 14281 14284 14289 14293 14319 14323 14326 14342 14345 14347 14348 14371 14373 14378 14382 14419 14422 14459 14464 14492 14510. **ఒంగోలు:** 5756 8669 8685 8687 8690 8702 8712 8734 8743 8758 8798 8810 8817 8819 8820 8826 8830 8832 8838 8853 8866 8871 8875 8877 8884 8885 8886 8887 8894 8895 8896 8899 8900 8905 8906 8907 8917 8924 8925 8927 8930 8932 8933 8940 8949 8957 8960 8965 8970 8984 8995 9005 9019 9022 9023 9025 9042 9043 9048 9057 9063 9087 9091 9092 9097 9107 9110 9112 9116 9120 9131 9132 9144 9154 9155 9175 9176 9184 9199 9209 9211 9215 9232. **ఒంగోలు-2:** 12178 12194 12198 12199 12204 12211 12228 12235 12256 12259 12268 12269 12298 12303 12311 12318 12343 12370 12405 12417 12421 12424 12430 12433 12441 12447 12449 12451 12454 12457 12461 12462 12473 12480 12481 12487 12496 12497 12502 12503 12505 12508 12510 12514 12518 12540 12562 12566 12589 12604 12606 12620 12634 12655 12667 12673 12677 12678 12680 12682 12690 12691 12701 12709 12716 12721 12744 12752 12753 12757 12772 12781 12785 12801 12803 12805 12814 12830 12837 12840 12843 12845 12854 12862 12883 12886 12897 12898 12904 12905 12910 12912 12913. **మార్కాపూర్:** 10573 10582 10660 10675 10822 10957 11195 11217 11218 11222 11248 11255 11283 11290 11300 11313 11314 11319 11323 11345 11364 11365 11366 11367 11372 11373 11374 11378 11380 11393 11400 11402 11416 11417 11418 11420 11424 11432 11434 11437 11438 11439 11440 11441 11444 11445 11446 11447 11448 11461 11463 11466 11487 11488 11489 11494 11497 11498 11499 11500 11502 11513 11528 11552 11555 11556 11557 11564 11568 11577 11578 11585 11589 11596 11602 11604 11608 11610 11624 11634 11635 11645 11646 11649 11651 11658 11676 11677 11697 11698 11708 11709 11713 11715 11717 11719 11720 11723 11728 11732 11734 11739 11744 11745 11748 11756 11773 11775 11789 11799 11802 11811 11819 11829 11830 11831 11832 11833 11835 11836 11837 11840 11844 11846 11857 11860. **కందుకూరు:** 2803 3170 3653 4453 4461 4466 4482 4484 4488 4500 4518 4532 4542 4550 4583 4607 4618 4619 4620 4621 4622 4625 4631 4632 4633 4634 4635 4643 4645 4648 4651 4660 4667 4668 4669 4683 4689 4694 4708 4712 4714 4715 4720 4722 4725 4733 4755 4756 4757 4765 4773 4774 4781 4792 4794 4796 4799.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 28-05-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456.

తేది: 01-05-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-మార్కాపురం : మతోన్మాదంతో పెట్రేగిపోతున్న బిజెపికి మరోవైపు మతసామరస్యానికి, లౌకిక వాదానికి వెన్ను దున్నుగా ఉన్న ఇండియా కూటమిల మధ్య జరిగే ఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించే ఇండియా కూటమి బలపరిచిన ఒంగోలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ రెడ్డి, మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ అన్వర్‌ల విజయాన్ని కాంక్షిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ హయాంలో దేశం అన్ని రంగాలలో తీవ్ర సంక్షోభాన్ని చవి చూసిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ 10 సంవత్సరాల కాలంలో దేశంలో మతోన్మాదం పెట్రేగి పోయిందని, దీంతో అట్టడుగు వర్గాలకు రక్షణ కరువైందని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఇటు రాష్ట్రం, అటు దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని, కావున వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా జావిద్ అన్వర్‌ను గెలిపించాలని సుధాకర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి జావిద్ అన్వర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, కావున మే 13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రను వేసి వేయించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీపీఐ నియోజక వర్గ సెక్రేటరి అందె నాసరయ్య, ఈ కార్యక్రమంలో సిపిఎం సెక్రటరీ డి సోమయ్య సిపిఐ జిల్లా నాయకులు ఎస్కే కాశీం పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తేనే మహిళలకు పెద్దపీట

ఎన్డీఏ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యతో పాటు వారి సంక్షేమానికి పెద్ద పేట వేస్తారని దర్శి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోలవరం, పెదరావిపాడు, మారెళ్ళ, మక్కినేని వారి పాలెం, నాయుడుపాలెం, ఉమామహేశ్వరపురం, వేంపాడు, తమ్మ లూరు, జమ్మలమడక, పూరిమెట్ల గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చి వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళల ఆర్థిక అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు షూరిటీతో రాష్ట్రానికి భవిష్యత్తు గ్యారంటీ అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మినీ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముందుగా పోలవరం గ్రామస్తులు గొట్టిపాటి లక్ష్మి కి ఘనంగా స్వాగతం పలికారు. రాములో అనారోగ్యతో బాధపడుతున్న అంజిరెడ్డిని పరామర్శించారు. వేంపాడు గ్రామం వద్ద చైతన్య చైతన్య రథంపై నుంచి ప్రజలకు అనువాదం చేస్తూ మాట్లాడారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిల సమక్షంలో సమాజ్ వాది పార్టీ మహిళా నాయకురాలు అడపాల నాగమణి గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక నాయకుడైన అశోక్‌రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని మద్దతు తెలియజేస్తూ, 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. గిద్దలూరు అసెంబ్లీకీ సమాజ్ వాది పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నాగమణి, నిన్నటి రోజు తాను వేసిన నామినేషన్ ను విత్ డ్రా చేసుకొని, మంగళవారం ఉదయం మాగుంట, ముత్తుముల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

నేడు మన ఊరికి మన శివన్న

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని తూర్పు కంభంపాడు, బట్లపల్లి. నాయుడుపాలెం, మారెళ్ళ గ్రామాలలో మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ బంక రమణమ్మ నాగిరెడ్డి. ఆంజనేయడైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మన ఊరికి మన శివ న్న ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ముస్లిం, మైనార్టీలకు రక్షణ ఇండియా కూటమితోనే

కాంగ్రెస్ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో ముస్లీం, మైనార్టీలకు, క్రిస్టియన్లుకు, మహిళలకు ఇండియా కూటమితోనే సాధ్యమని ఒంగోలు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం కొత్తపట్నం మండలంలోని అల్లూరు గ్రామంలో కాంగ్రెసు పార్టీ తరుపున ఎంపి గా బరిలో దిగిన ఈదా సుధాకరరెడ్డి ప్రచారం ప్రారంభించారు. అల్లూరు గ్రామం లో ముస్లిం సోదరులను కలిసి కాంగ్రెసు ను గెలిపించాలని బిజెపి కి సమాధానం చెప్పేందుకు సమయం వచ్చింది ఆ సమాధానం ఓటు తో చెప్పాలని ఆ ఓటు కూడా సీపీఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు వేసి దేశంలో ఉనికి ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు.

టీడీపీలో చేరిన గిద్దలూరు మాజీ ఉప సర్పంచ్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గిద్దలూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ రఖీబ్ తన అనుచరులతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. సందర్భంగా వారికి టిడిపి కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు పట్టణంలో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన సయ్యద్ షాజీద్, సయ్యద్ బికారి, ఫిరోజ్ ఖాన్, షేక్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌కు నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జరిగాయి. అధ్యక్షులుగా భూపని కాశయ్య, ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రవీంద్రనాథ్, కార్యదర్శిగా యద్దనపూడి అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా ఎస్.కె కాశీం వలి, కోశాధికారిగా డీజే స్టాలిన్లు ఎన్నికయ్యారు. మొత్తం 141మంది ఓటర్లకు గాను 129 మంది ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులుగా పైడిమర్రి రామచంద్ర, బి వేణుగోపాల్ లు వ్యవహరించారు. ఈ నూతన కమిటీని పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అభినందించడం జరిగింది.

రూ.11.42లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ చే రూ.11.42లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గుంతకల్ రైల్వే ఎస్పీ కే. చౌడేశ్వరి ఉత్తర్వులు మేరకు, నెల్లూరు రైల్వే డిఎస్పి సి విజయ్ భాస్కర్ రావు పర్యవేక్షణలో, ఈనెల 29వ తేదీ రాత్రి ఒంగోలు రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీము ఎన్. శ్రీకాంత్ బాబు, సీఐ, తన సిబ్బంది ఎం మురళి, ఎం. శ్రీనివాసులు, ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాబోయే సాధారణ ఎన్నికల సందర్భంగా జరుగుతున్నటువంటి సాధారణ తనిఖీల్లో భాగంగా రాత్రి ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద జరుపుతున్న తనిఖీలలో రైలు నం.12709 సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు నందు ప్రయాణిస్తున్నటువంటి అమరా మధు అనే వారి వద్ద నుంచి 11 లక్షల 42 వేల ఒక వంద రూపాయలు ని కలిగి అనుమానాస్పదమైన సంచితో ఉండగా దానిని తనిఖీ చేయగా అనుమానాస్పద పరిస్థితులలోపై డబ్బులు తీసుకెళు తున్నట్లు గుర్తించబడింది. ఆ రూ.11, 42,100/- లక్షల డబ్బు సంబంధించి తాలూకా ఎటువంటి ఆధారాలు లేనందువలన, వాటిని సీజ్ చేసి పంచినామా రాయడం అయినది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, తగిన ఉత్తర్వుల కోసం జిల్లా గ్రీవెన్స్ కమిటీ, ప్రకాశం జిల్లా, ఒంగోలుకు మరియు ఇన్కమ్ టాక్స్ వారికి తదుపరి ఉత్తర్వులు నిమిత్తం పంపబడుతుందని పోలీసులు తెలిపారు.

Format C-1

(for the candidate to publish in the Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of The Candidate - **CHEVIREDDY BHASKAR REDDY, Old D. No. 1-04, New Door No. 1-32, Thummalagunta Village & Post, Tirupati Rural Mandal, Tirupati District, Andhra Pradesh - 517502**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of the Election: **GENERAL ELECTIONS TO HOUSE OF THE PEOPLE (LOK SABHA)**

Name of the Constituency: **16- ONGOLE PARLIAMENTARY CONSTITUENCY**

I, Cheviredddy Bhaskar Reddy (name of candidate), a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Judicial Megistrate of 1st class Court, Markapur	FIR No.70 /2024 Yerragonda palem, Prakasam District, A.P.	Investigation Pending	U/s. 171H, 171F IPC, 155 CRPC Case is registered based on report of one M. Subba Reddy, FST team IB unlawfully assembly and conducting the LED screen behind the stage also prepared Non-Veg meals approximately 1500 - 2000 persons without having any permission.
2	Judicial Megistrate of 1st Class Court, Markapur	FIR No.99 /2024 Markapur Town P.S., Prakasam District, A.P.	Investigation Pending	U/s. 171F, 171H IPC, 155 2CRPC This is a Crime which was registered based on the report of Sri E. Kiran, Municipal Commissioner, Markapur, Municipality for introduction of Cheriveddy Bhaskar Reddy by the Anna Venkata Rambabu candidate contesting from Markapur. Distributed a Petrol Coupons to Bike Riders, allowing unlimited vehicles to participate incurring unlimited expenditure, which is consider an inducement to Voters.
3	IIIrd AJFCM Tirupati, Tirupati District	FIR No.68 /2019 M.R.Palli P.S.,Tirupati Tirupati District,	Charge Sheet not yet filed	U/s. 341 R/w 34 IPC. The crime is registered by the M.R. Palli P.S. alleging for myself and others went to the Police Station, Tirupati on 6-2- 2019 at about 9.00 PM and wrongfully restrained the vehicle traffic by demanding the Police to register
4	IIIrd AJFCM Tirupati, Tirupati District	FIR No.66 /2019 M.R.Palli P.S.,Tirupati Tirupati District,	Charge Sheet not yet filed	U/s. 153, 341 R/w 34 IPC The case is registered based on the report given by one C. Vasanthamma working as Panchayath Secretary, Vedantha puram G.P. in which it was alleged that myself and others went to the Pasupu, Kumkuma and raised slogan against the Govern ment and intended to commit rioting and obstructed legitimate duties of Government Officials
5	IVth AJMFC Chittoor	FIR No.16 /2019, 2 Town P.S., Chittoor, Chittoor District, A.P.	Charge Sheet not yet filed	U/s. 143, 341, 353, 188, 149 IPC The case is registered on a report given by the S.I of Police, Chittor-2 Town P.S. alleging that myself and certain others formed unlawful assembly and staged Dharna on Bangalore - Chennai Road in front of DTC main gate and caused slogans again at Government and demanded to release of our followers and defined the orders of the compliment and thereby obstruction him and his staff members from discharging his legitimate duties.
6	IIIrd AJMFC Tirupati	FIR No.434 /2018, M.R.Palli P.S., Tirupati Chittoor District, A.P.	Charge Sheet not yet filed	Section 353, 448, 506, IPC R/w 34 IPC That based on the report of Dr. V. Damodar Naidu, Vice Chancellor, Acharya N.G. Ranga Agricultural University. The above crime was registered against me and others wherein it was alleged that we criminally trespassed into the meeting place and obstructing the complainant with direct consequences.
7	1st Additional Junior Civil Judge Court, Tirupati	FIR No.20 /2014, Gajula mandyam P.S.,Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	U/s. 143, 283, 341, 506, IPC R/w. 149 IPC The above case was registered against me and other based on the report given by K. Sainath, Circle Inspector, Renigunta Rural Circle wherein. It was allotted that myself and others formed an unlawful assembly and kept the vehicles on the road wrongfully kept the vehicle across the road wrongfully restrained convoy of Central Minister Jayaram Ramesh caused breach of peace and raised Jai Samaikya Andhra Slogans
8	IVth Additional District Judge Court, Tirupati Tirupati District, A.P.	FIR No.259 /2012, East P.S., Tirupati Urban, Tirupati District, A.P.	Case Pending before the Court	Section 147, 353, 341, R/w. 149 IPC The above case was registered against me basing on the report given K. Sainath, C.I. of Police on 24-12-2010 myself and other assaulted the Police Officers and try to stop the convoy of the Chief Minister of A.P. squatting on the road.
9	Special Judicial Megistrate Tirupati Tirupati District, A.P.	FIR No.109 /2012, Chandragiri P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	STC No. 838/2015 The above crime is registered against me and others based on report given by one M. Guruswamy, Police Officer, Chandragiri P.S. alleging that myself and other staged Dharna near the Clock Tower Junction, Chandragiri on 07-07-2012 protesting about the water supply to Chandragiri Town and obstructed the vehicular movement
10	IVth ADJ cum S.C., S.T. Court Tirupati	FIR No.27 /2009, M.R.Palli P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	Special S.C. No. 10/2020 The crime is registered based on the report of one B. Rajini Kumari where in it was alleged that on 02-02-2009 at Thummalagunta Village, myself and others occupied the burial ground by Harijan of Thummalagunta and threatened them with dire consequence.
11	Special Judicial IInd Class Megistrate Tirupati Tirupati District, A.P.	FIR No.261 /2012, M.R.Palli P.S., Tirupati Tirupati District, A.P.	Case Pending before the Court	S.T.C. No. 327/2013 This is a crime which was registered based on the report of S.I of M.R.Palli P.S. where it was alleged that on 6-11- 2012 on the way to Kalyana Venkateswara Swamy Temple near Hathiramji Mutt Lands cross, Thummalagunta. I abstract the public by negligently parking one unnumbered water tank of Tractor and Trailor of Tractor bearing registration No. AP03W-3150.

(Sd/- CHEVIREDDY BHASKAR REDDY)

16- ONGOLE PARLIAMENTARY CONSTITUENCY

చంద్రబాబుకు స్వాగతం పలకాలి

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్‌డీఏ కూటమి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చీరాల పర్యటన ఉన్నందున ఘన స్వాగతం పలకాలని జనసేన పార్టీ ఎన్నికల సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్, నెల్లిమర్ల నియోజక వర్గ పరిశీలకులు ఆలా అనిల్‌కుమార్ జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. బాపట్ల పార్లమెంట్ కూటమి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, పర్చూరు అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య గెలుపునకు జనసైనికులు కృషి చేయాలని కోరారు.

83వ రోజుకు చేరిన అన్నదానం

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమం మంగళవారం నాటికి 83వ రోజు చేరింది. ఈ సందర్భంగా వేటపాలెం రోటరీ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదన్నారు. వారిని స్మరించుకోవటం మన బాధ్యతని వివరించారు. బొంబాయి వాస్తవ్యులు బండా రు ఆంజనేయ ప్రసాద్,గౌరీ దంపతులు వారి తల్లిదండ్రులు బండారు జయచంద్ర శర్మ,హైమావతి జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు,గుత్తి పరంజ్యోతి,వృద్ధులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బుర్లవారిపాలెం పంచాయితీ పెర్లవారిపాలెం గ్రామస్తులు 40 కుటుంబాలు టీడీపీ కార్యాలయంలో కొండయ్యను కలిసి మద్దతు ప్రకటించారు. యువనాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్, మహేంద్రనాథ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. యువ నాయకురాళ్లు తెన్నేటి రమ్య,శి వనారాయణి దేవిలు నెహ్రూ కూరగాయల మార్కెట్‌లో, పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం టీడీపీ అభ్యర్థి ఎంఎం కొండ య్యను పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక తెదేపా,భాజపా,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణా చర్యలపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల : వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలెవ్వరు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బయట తిరగవద్దని ప్రజా వైద్యులు గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. మంగళ వారం చీరాల విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై కర పత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు మాట్లాడుతూ వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి తీసుకెళ్ళాలని తడి గుడ్డతో శరీరం తుడవాలన్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ, లేదా గ్లూకోస్ ద్రావణం తాగించాలని తెలిపారు.అనంతరం మానవత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే.ఏకాంబరేశ్వరరావు, బత్తుల బ్రహ్మారెడ్డి, నాగ విరభద్రా చారి, వడలి రాధాకృష్ణ, యలమందరెడ్డి,గాదె హరిహర రావు, గుత్తి శివకుమార్, మునిరుల్లఖాన్ పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి: జడ్జి

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో ఆర్థిక స్తోమత ఖైదీలకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అవకాశం ఉందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రేపల్లె సబ్ జైలును సందర్శించారు. అనంతరం సబ్ జైలు ప్రాంగణంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ సరికావేశంలో క్షణికా వేశంలో తెలిసో తెలియక తప్పులు చేసి నేరస్తులుగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కూడా కోర్టులు అమలు చేస్తున్న చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏ కేసులలో ఎప్పటి నుండి సబ్ జైల్లో ఖైదీలుగా ఉంటున్నారని పూర్తి వివరాలు న్యాయమూర్తులు ఖైదీలను సబ్ జైల్ అధికారిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిక్ష పూర్తి అయిన తర్వాత బయటికి వెళ్లి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ సత్ప్రవర్తనతో మెలగాలని ఖైదీలకు న్యాయమూ ర్తులు సూచించారు. సబ్ జైలును ఖైదీలు ఉండే గదులను న్యాయమూర్తులు తనిఖీ చేసి వారికి అందుతున్న సదు పాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ,సబ్ జైలు అధికారి వెంకటేశ్వరరావు జైలు సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం: వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా రావాలని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం మునిసిపాలిటీలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల విశ్వసనీయతను ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చూరగొన్నారన్నారు. గత ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎన్ని అమలుచేసిందో జగనన్న పాలనలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో ప్రజలు ఆలోచించాలన్నారు. చీరాలలో కూడా గత పాలన ఈ ఐదేళ్ల పాలన ప్రజలు బేరీజు వేసుకోవా లని మంచికి చెడుకు జరిగే యుద్ధంలో మంచివైపు నిలబడాలని ప్రజలను కోరారు. చీరాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అందరు అండగా నిలచి ఎమ్మెల్యే అభ్యర్థి తనకు, ఎంపీ అభ్యర్థిగా నందిగాం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, చైర్మన్,వైస్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జీలు, రాష్ట్ర డైరెక్టర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేసేందుకు మాలలంతా సిద్ధం: యోనారాజు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రెండవ సారి సీఎం కావాలని ఆకాంక్షిస్తూ పీవీరావు వ్యవస్థాపక మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్తా యోనా రాజు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పర్యట నలో భాగంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం పట్టణంలోని ఎస్ఎన్‌పి అగ్ర హారం సాయి ప్యాలెస్‌లో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఐదేళ్లలో సంక్షేమ పథకాలు ద్వారా ఎస్సీలకు రూ.70 వేల కోట్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాలు గురించి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, అన్ని నియోజకవర్గాలకు కరపత్రాలు వేయించి అన్ని ఎస్సీ పల్లెలకు పంచుతూ జగన్ పక్షాన మాలలం జగన్ మోహన్ రెడ్డి తోనే ఉన్నామని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 500 గృహాల దాటిన మాల, మాదిగ పల్లెలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటిస్తామని మేనిఫెస్టోలో పెట్టారన్నారు. ప్రత్యేక పంచా యతీలు ఇస్తే మా మాల,మాదిగల బతుకులు మారతా యని ఇలాంటి నిర్ణయాలు తీసుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఉన్నామని తెలిపారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యేలందరిని, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతిని గెలిపించి మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని బాపట్ల జిల్లాలోని మాలలకు విజ్ఞప్తి చేశారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి కొండ సునీల్, రాష్ట్ర కార్యదర్శి యాతం సునీల్, మాల మహానాడు యువ నాయకులు శ్రీకర్, రాజు, సూర్య, నాని, వెంకటేష్, వినయ్, జనార్దన్, గిరి పాల్గొన్నారు.

మాల్యాద్రి సేవలు అమూల్యం

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మాల్యాద్రి కళాశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కళాశాల విద్య ఆర్జేడి కళావతి చెప్పారు. మంగళవారం మాల్యాద్రి పదవీ విరమణ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాల్యాద్రి ఉత్తమ అధ్యాపకుడిగా, అత్యుత్తమ ప్రిన్సిపాల్‌గా పురస్కారాలు అందుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమణరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణ్ రెడ్డి కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పి.సి సాయిబాబు, డాక్టర్ బి.శరత్ బోస్, అలపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. చేబ్రోలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,అద్దంకి కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు ప్రసంగించారు. కళాశాల సిబ్బంది మాల్యాద్రిని ఘనంగా సత్కరించారు.

డాక్టర్ మంజుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని విశ్వేశ్వరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు అఖండ మెజారిటీతో గెలిపించాలని అనగాని చెల్లెలు డాక్టర్ కమల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం నాయకులు ఆలూరు బిక్షాలు, తాడిపత్రి మల్లికార్జునరావు, తేజ, వెంకటేశ్వర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు హాజరుకావాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాలలో నిర్వహించే బహి రంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ ఎన్నికల కమిటీ సభ్యులు ఆలా శ్రీధర్ పిలుపునిచ్చారు. తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల తరపున ఉమ్మడిగా నిర్వహిస్తున్న ఈ సభకు అధిక సంఖ్యలో జనసేన శ్రేణులు తరలి వచ్చి చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని కోరారు. రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులను బలపరచి గెలుపొందేలా కృషి చేయాలన్నారు.

ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం..

విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సోమవారం అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట మండలాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలం, మరియు గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, బిజేపీ, జనసేన నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి తాగునీరు సాగునీరు అందిస్తామని, పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందాలంటే మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని గతంలో తెలుగుదేశం ప్రజా సంఘాలు, వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీని పశ్చిమ ప్రకాశం వాసుల గోడును జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిం దన్నారు. రేపు ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించి నియోజక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్య అయినటువంటి రైల్వే గేట్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. సగిలేరు వాగు మరమ్మతులును కూడా చేపడతామన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో నాడు టీడీపీ హయాంలో అశోక్‌రెడ్డి కృషితో జరిగిన అభివృద్ధి తప్ప, ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి ప్రజలకు ఎంతో అన్యోన్య బంధం ఉందని, ప్రజలకు సేవ చేయడమే మాగుంట కుటుంబం లక్ష్యం అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిం చారు. తాము గెలిచిన మొదటి రోజు నుండే నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామ న్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల అధ్యక్షులు, టీడీపీ, బిజెపి, జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని తిమ్మాపురం గ్రామం, దోర్నాల పట్టణంలో మంగళవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర వదినమ్మ తాటిపర్తి వనజ, దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మా పద్మజ యల్లేష్, మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్‌కి ఒక ఓటు వెయాలని గడపకు తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, బొగ్గరపు రమేష్, పల్లా మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి యువకులు చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో పట్టణంలోని 7వ వార్డుకు చెందిన 50 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యమని రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమన్నారు. టిడిపిలో చేరిన యువత మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో అశోక్ రెడ్డికి మరియు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన మద్దికట్ల నరేంద్ర, ఓదేల మనోహర్, అఖిల్, ఓదేల రాజేష్, డేవిడ్, శ్రీను, ప్రసన్న కుమార్, అనిల్, ఇజ్రాయేలు, భాస్కర్, ఓబయ్య, కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అజితరావు ప్రచారం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని పలు గ్రామాలలో చిలకచర్ల, వైచర్లపల్లి, నల్లగుంట్ల గంటవానీ పల్లి, గ్రామాలలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదల అజితరావు పర్యటించారు. ప్రజలు ఆమెను ఎంతో ఆప్యాయంగా, అనురాగంగా పలకరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన తొమ్మిది పథకాలను ప్రతి ఒక్కరికి వివరించుకుంటూ ముందుకు సాగిన బూదాల అజితరావు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె ప్రచారం నిర్వహించారు. పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని పార్టీ కండువా కప్పి భూదాల ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ జబ్బార్, రాజయ్య యాదవ్, తిరుపతి రెడ్డి, సిపిఐ సిపిఎం పార్టీ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఓటర్ల పండుగలా నిర్వహించాలి: పరిమళ సింగ్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఓటర్ల పండుగలా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపడానికి ఎన్నికల కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటర్‌కి సమాన హక్కులు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి అమలవుతుందనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు చిహ్నాల కేటాయింపు జరిగిందన్నారు.కోడ్ ఉల్లంఘిస్తే ఎలాంటి వారిపైనైనా చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అధికారులు పని చేస్తున్నారని వివరించారు. కోడ్ ఉల్లంఘన, ప్రజల సమస్యల పరిష్కార వేదికగా సి-విజిల్ పనిచేస్తుందన్నారు. ఇందులో నమోదయ్యే ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకునే వ్యవస్థ పని చేస్తుందన్నారు.ఎన్నికలు సామరస్యంగా జరగడానికి బరిలో ఉన్న అభ్యర్థులంతా సహకరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులంతా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. మే 13వ తేదీన ఎన్నికలు జరపడానికి ఈవీఎం యంత్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.ఎన్ఐసి సాఫ్ట్ వేర్ ద్వారా మే ఒకటో తేదీన రెండో దశ రాండమైజేషన్ నిర్వహిస్తా మన్నారు .అభ్యర్థుల సమక్షంలోనే పారదర్శకంగా ఆయా పోలింగ్ కేంద్రాలకు యంత్రాలను కేటాయిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను అభ్యర్థులు పరిశీలించవచ్చన్నారు. 11,142 పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చాయని,హోమ్ ఓటింగ్ కొరకు 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగుల నుంచి 1,137 దరఖాస్తులు అందాయన్నారు. వారికి నిర్ణయించిన తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఓటింగ్ జరుగుతుందన్నారు.అభ్యర్థులు ప్రచారాలకు వెళ్లే సమయంలో పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఎన్నికల నిబంధనలపై ఎస్పీ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు కాజన్ సింగ్,ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,నోడల్ అధికారి హరికృష్ణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం: సోమరాజు

విశాలాంధ్ర-కనిగిరి : బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్య మవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బండారు సోమరాజు అన్నారు. మంగళవారం ఎన్డిఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా ఉగ్ర నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బండారు సోమరాజు మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డి గెలిచిన వెంటనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని, కనిగిరి మున్సి పాలిటీ పరిధిలో బీసీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఉగ్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రావటం తథ్యమని వచ్చిన వెంటనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తానని, బీసీ భవనానికి స్థల సేకరణ చేసి భవన నిర్మాణం వెంటనే చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామ రాజు, గౌరవ అధ్యక్షులు పల్లా మాలకొండ రావు, బ్రహ్మం గౌడ్, నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గద్దె నరసింహులు, చింతలపూడి వాసు, బత్తుల సత్యనారాయణ, బత్తుల రత్తయ్య, ఎలవర్తి వెంకట్రావు, జాతీయ కళాకారుల సంఘం అధ్యక్షులు కన్నీరు రమణయ్య, కందుకూరు బీసీ నాయకులు ఎన్నముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి, అన్నాను గెలిపించండి

విశాలాంధ్ర-మార్కాపురం : ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నా రాంబాబు తనయుడు డాక్టర్ అన్నా క్రిష్ణ చైతన్య ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన మండలంలోని వేములకోట గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అందులో భాగంగా 500 కోట్ల నిధులతో మెడికల్ కళాశాలను నిర్మించడం జరిగిందని అన్నారు. అమ్మ ఒడి, నాడు-నేడు, విద్యాదీవెన పథకాల ద్వారా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి పేద విద్యార్థులకు ఆంగ్ల బోధన, ఉన్నత విద్యను అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆయా గ్రామాలలో పంటలకు సంబంధించిన అనేక సలహాలు, సూచనలను అందచేస్తూ వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం పాటు పడిందని అన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు ద్వారా వివిధ ప్రభుత్వ విభాగానికి చెందిన 526 సేవలను నేరుగా ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు. గతంలో బర్త్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టు నెలలతరబడి తిరగాల్సి వచ్చేదని, అయితే జగన్ పుణ్యమా అని సచివాలయాలు ఏర్పాటు ద్వారా యుద్ధ ప్రాతిపదికపై సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా భావించి ఎంపీ అభ్యర్థిగా భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబులు పోటీ చేస్తున్నారని మే 13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నా క్రిష్ణ చైతన్య ఓటర్లను కోరారు.

శివభాగ్యరావు ఎన్నికల గుర్తు విజిల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఏపీ యునైటెడ్ ఫ్రంట్ బలపరిచిన బాపట్ల అసెంబ్లీ ఆల్ తెలుగు ప్రజా పార్టీ అభ్యర్థి ప్రజా బంధువు, సామాజిక సేవాతత్పరుడు డాక్టర్ కటికల శివభాగ్యరావుకు ఎన్నికల గుర్తుగా విజిల్ కేటాయించారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివభాగ్యరావు మాట్లాడుతూ తనకు విజిల్ గుర్తును కేటాయించడంపై ఎన్నికల కమిషన్, ఎన్నికల సంఘం అధికారులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. విజిల్ అనేది ప్రజల్లో మేలుకొలుపు, ప్రజలు ప్రశ్నించడం, చైతన్యవంతం చేయటం వంటి అవగాహన అంశాలను కలిగిస్తుందన్నారు.విజిల్ గుర్తు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.బాపట్ల అసెంబ్లీ పరిధిలోని ఓటర్లందరూ తన కేటాయించిన విజిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ సోషల్ మీడియాకన్వీనర్ కటికల మోషే పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు రామకోటేశ్వరరావు, సుబ్బరాజు విశేష సేవలు

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై జి.రామకోటేశ్వరరావు, ఏఎస్సై అంగిరేకుల సుబ్బరాజులను ఎస్పీ వకుల్‌జిందాల్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇరువురు 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో వివిధ హోదాలలో నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ,ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ అనంతరం ఏ విధమైన అవసరం వచ్చిన మీకు,మీ కుటుంబ సభ్యులతోపాటు మేము కూడా తోడుంటామని,ఏ అవసరం వచ్చిన పోలీస్ శాఖ నుండి మా వంతు సహాయాన్ని అందిస్తామని భరోసా కల్పించారు. వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, పదవి విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి విజయం తథ్యం

విశాలాంధ్ర-మార్కాపురం : గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఎన్డీఏ కూటమి విజయం తథ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పార్టీ నాయకులు మాగుంట రాఘవరెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మంగళవారం పట్టణంలో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో పాటు అసంపూర్తిగా మిగిలిపోయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసి 4.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కందుల నారాయణరెడ్డి అన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

ఇండియా కూటమి అభ్యర్థి శివశ్రీలక్ష్మిజ్యోతి

విశాలాంధ్ర – మార్టూరు : ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని పర్చూరు నియోజకవర్గం ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లగొర్ల శివ శ్రీలక్ష్మీ జ్యోతి యాదవ్ అన్నారు. మంగళవారం మార్టూరులోని మార్టూరు, హనుమంతరావు నగర్, క్వారిగుంట్ల, అంబేద్కర్ నగర్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్ గాంధీ పేర్కొంటున్నారని తెలిపారు. మే 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీసీ ప్రధాన కార్యదర్శి పేరం ప్రభాకర్ నాయకులు నల్లగొర్ల వెంకట రామరాజు, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ్రాజుపల్లి అంబేద్కర్, సీపీఎం నాయకులు బత్తుల హనుమంతరావు, సీపీఎం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు నాయకులు పోతిన సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గొట్టిపాటి పవన్ కుమార్, షేక్ సనావుల్లా భాష, మహమ్మద్ గాని, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆడబిడ్డగా అభ్యర్థిస్తున్న ఆదరించండి: భార్గవి

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి పోలవరం పంచాయితీలో మంగళవారం ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ , ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సీలింగ్ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో మహిళలకి పెద్దపీట వేశారని సంక్షేమ పథకాలను నేరుగా మహిళల బ్యాంక్ ఖాతా లోకి జమ చేశారని అన్నారు. మహిళా పొదుపు సంఘాలకు చెప్పిన రుణమాఫీ చేశారని అన్నారు.

మహిళలందరూ జగనన్నకు అండగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను తిరిగి అందరం ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు . కనిగిరి ప్రజలు అందరు ఆశీర్వదిస్తే ప్రజా సేవ చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కస్తూరి రెడ్డి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మునగాల పెద బ్రహ్మారెడ్డి, సర్పంచ్ చిలకల మాలకొండయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక వాడల్లో అరుణ పతాకాలు ఆవిష్కరించాలి

విశాలాంధ్ర – రేపల్లె : అన్ని కార్మిక వాడల్లో కార్మికులు అరుణ పతాకాలను ఆవిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు పి.నాగాంజనేయులు, రేపల్లె ఏరియా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ మంగళవారం పిలుపునిచ్చారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ కక్ష సాధింపునకు సమిధలైన టిడ్కో గృహాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – అద్దంకి : వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు సమిధలుగా పేదవాడి ట్రిట్కో గృహాలు మారాయని ఎమ్మెల్యే, ఎన్డీఏ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డుల్లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీగా తేనేటి కృష్ణ ప్రసాద్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు టీడీపీ హయాంలో ఇంటింటికి తిరిగి ఎవరైనా పింఛన్లకు అర్హులు ఉన్నారా అని ఆరా తీసి మరి పింఛన్లు సంక్షేమ పథకాలను అందిస్తే నేడు వైసీపీ నేతలు కొత్తవి మంజూరు చేయకపోగా టీడీపీ సానుభూతిపరులు మద్దతుదారులు నెపంతో దాదాపు 50 పింఛన్లను అకారణంగా తొలగించారన్నారు. పట్టణంలో డ్రైనేజీ పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, టీడీపీ అధికారంలోకి రాగానే పట్టణ ప్రణాళికలు రూపొందించి శాశ్వత పరిష్కారం చూపెడతామన్నారు. నాడు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాదాపు రూ.85 కోట్ల మంజూరు చేయించామన్నారు. వైసీపీ విద్యుత్ చార్జీలు సర్ చార్జ్, ఫిక్సిడ్ చార్జ్,ట్రూ అప్ చార్జీల పేరిట 9సార్లు పెంచి సామాన్యుడిపై మోయలేని భారం వేశాదని, బస్ ఛార్జీను 3సార్లు పెంచి పేదవాడికి బస్సు ప్రయాణాన్ని దూరం చేసిందన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,13,832లక్షల గృహ సముదాయాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొదటి దశలో అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని శింగరకొండ వద్ద వెయ్యికి పైగా టిడ్కొ ఇళ్ల నిర్మాణాలు 90శాతం పనులు పూర్తి చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకపోవడం దారుణమని,పేదల పట్ల వైకాపా చిత్తశుద్ధి ఏపాటిదో లబ్ధిదారులు అర్థం చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చెత్తపై, మరుగు దొడ్లపై పనులు వేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచాడన్నారు. మద్యనిషేధం హామీ ఇచ్చి, ప్రమాదకర మద్యం అమ్ముతూ పేద ప్రజల ప్రాణాలు తీస్తూ వారి కుటుంబాలను నడిరోడ్డులో పడవేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరో 12 రోజుల్లో సాగనంపేందుకు మహిళలంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి,జనసేన నేతలు పట్టణ కౌన్సిలర్లు,గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: వేగేశన

విశాలాంధ్ర – బాపట్ల : సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. పట్టణంలోని 21,22,23 వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతి చోటా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు,వీధిలైట్లు,మురుగు కాలువల ప్రక్షాళన, దోమలు నివారణ మొదలగు సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే, సైకిల్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా,అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఈ ప్రాంతం బిడ్డగా లోకల్ మేనిఫెస్టోను సిద్ధం చేసి అద్వానంగా ఉన్న రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన, మొదలగు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని వేగేశన ప్రజలకు భరోసా ఇచ్చారు. బాపట్ల పార్లమెంట్ నియోజ కవర్గ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ను సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. పార్టీల నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మేడే విజయవంతం చేయండి

విశాలాంధ్ర – రేపల్లె : 138వ మేడే వేడుకలను పురస్కరించుకొని బుధ వారం రేపల్లె సివిల్ సప్లై కార్మికులు ఏర్పాటుచేసిన మేడే దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆయా యాజమాన్యాలు పని గంటలతో పాటు వేతనాలు మనస్ఫూర్తిగా అందించినప్పుడే నిజమైన మేడే వేడుకలు కార్మికులు జరుపుకుంటారన్నారు. బుధవారం రేపల్లెలో జరగబోయే మేడే వేడుకలకు ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సామ్యూల్, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘ నాయకులు పాల్గొంటారని ఆమె వివరించారు. అలాగే 13వ వార్డు అంగన్వాడి సెంటర్ వద్ద మేడే కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని వర్గాల సంక్షేమం దిశగా మేనిఫెస్టో రూపకల్పన: ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విడుదల చేసిన కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి చేసేందుకు అనుగుణంగా ఉందని కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం అమరావతి గ్రౌండ్లో మంగళవారం సాయంత్రం మేనిఫెస్టోపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పండుగ వాతావరణాన్ని తెచ్చిందన్నారు. అన్ని వర్గాల వారికి ప్రయోజనం కలిగేలా మేనిఫెస్టో ఉండటం సంతోషకరమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తానని, బీసీలకు రక్షణ చట్టం తెస్తామని, పెన్షన్ నగదు 3వేల నుంచి 4 వేలకు పెంచడం, ఐదు సంవత్సరాల కాలంలో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, 2014- 19 టైంలో ఉన్న పథకాలన్నీ కొనసాగిస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. టిడిపి శ్రేణులు రంజకమైన టిడిపి మేనిఫెస్టోని గ్రామస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ సందాని రోషన్, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, పిచ్చల శ్రీనివాసరెడ్డి, గుడిపాటి ఖాదర్ ,తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మినేని సురేంద్ర, అచ్చాలరవి, ఉండేలా శ్రీనివాసులు, బ్రహ్మంగౌడ్, రంగారావు, బుల్ల బాలబాబు తదితరులు పాల్గొన్నారు.

అంతరించిపోతున్న యుద్ధకళ కర్రసాము

- ముత్తిరెడ్డి నాగేశ్వరరావు శిక్షణ
- అంబేద్కర్ సర్కిల్లో ప్రదర్శన
- సీపీఐ నేత శ్రీధర్ పర్యవేక్షణ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : అంతరించిపోతున్న ప్రాచీన యుద్ధకళను బాపట్లకు చెందిన ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబం నేటికీ కొనసాగించటం విశేషం. తండ్రి విద్యను పునికి పుచ్చుకుని కర్రసాము దినచర్యలో భాగంగా సాధన చేస్తున్నామని ముత్తి రెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద మంగళవారం పోలేరమ్మ తిరునాళ్ళ సందర్భంగా కర్రసాము ప్రదర్శించి ప్రజల చేత ఔరా అనిపించుకున్నారు. బాపట్ల పట్టణం రాజీవనగర్ కాలనీకి చెందిన ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు కుమారులు బాలనాయుడు, నాగేశ్వరరావు, శ్రీనివాసు, మామిడి బత్తుల అశోక్, ఘనిలు కర్రసామును వారి ఆసక్తి కల వారికి నేర్పిస్తున్నారన్నారు. ఆత్మరక్షణ కొరకు ప్రాచీన కాలంలో ప్రాచుర్యం పొందిన కర్రసాము ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ యుద్ధ కళగా పిలవబడేదన్నారు. పూర్వం యువకులు తమను తమ గ్రామాలను రక్షించుకోవడానికి యుద్ధ కళలో శిక్షణ పొందే వారు. అదేవిధంగా గ్రామాల్లో సాధారణంగా జరిగే దొంగతనాలను అరికట్టడనికి ఈ కర్ర సాము వారికి సహాయపడింది. ప్రస్తుత ఈ రోజుల్లో కర్ర సాము నేర్పించే వారే కరువయ్యారన్నారు. ప్రాచీన యుద్ధకళ అంతరించిపోతున్న ముత్తిరెడ్డి వెంకటేశ్వర్లు ముగ్గురు కుమారులు వారి తండ్రి నుంచి ఈ విద్యను నేర్చుకొని వారి కుమారులకు వారి మనుమలు మనుమరాండ్రులకు ఈ కర్ర సాము నేర్పించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. తండ్రి నుంచి నేర్చుకున్న ఈ యుద్ధకళ మరచిపోకూడదు అని ఆత్మరక్షణ విద్యను అందరికీ నేర్పించి అందరి మన్ననలను పొందుతున్నారు. సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్ కర్రసాము ప్రదర్శన పర్యవేక్షించారు.